మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం
19 అక్టోబర్ 2026
పేజీలు : 4
@mvaartanews
www.mivaartanews.com

# ఖమ్మం జిల్లా గోపా ఆధ్వర్యంలో గౌడ్ విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభ పురస్కారాల ప్రధానోత్సవం.

**ఖమ్మం అక్టోబర్ 18 మీ వార్త ప్రతినిధి:**

ఖమ్మం జిల్లా గోపా ఆధ్వర్యంలో గౌడ్ విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభ పురస్కారాల ప్రధానోత్సవం ఖమ్మం నగరంలో ఉన్న లైన్స్ క్లబ్ భవనంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు సంస్కారాన్ని కూడా పొందాలని తద్వారా పిల్లల భవిష్యత్తు కోసం కష్టాన్ని కూడా ఇష్టం చేసుకుని తీవ్రంగా శ్రమించే తల్లిదండ్రులకు మేలు చేయాలని తలంపు కలుగుతుందని, తల్లిదండ్రులకు సేవ చేసే పనిని బాధగా కాకుండా బాధ్యతా అని తెలుసుకొనే అవకాశం కలుగుతుందని దీనివలన తల్లిదండ్రులు చివరి దశలో కూడా పిల్లలను ఆశీర్వదిస్తారని ఇవన్నీ జరగాలంటే విజ్ఞానంతో పాటు సంస్కారం కూడా చాలా అవసరం అని విద్యార్థిని విద్యార్థులకు బోధించారు. వచ్చే సంవత్సరానికి ఖమ్మం జిల్లా గోపా ఆధ్వర్యంలో జరగబోయే గౌడ్ విద్యార్థిని విద్యార్థులకు పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం ఖచ్చితంగా ఖమ్మంలో నిర్మిస్తున్న గౌడ్ కమ్యూనిటీ హాల్లో జరిపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ బండి సాయన్న గౌడ్ మాట్లాడుతూ గౌడ్ విద్యార్థిని విద్యార్థులు చదువులలో రాణించాలని భవిష్యత్తులో ఉపాధి ఉద్యోగాలు పొంది ఉన్నత స్థానం పొందాలని, విద్య ద్వారా వివేకం చైతన్యం మరియు జీవితం పై అవగాహన కలుగుతుందని జీవితంలో ఎప్పుడైనా ప్రతికూల పరిస్థితులు ఏర్పడినప్పుడు ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలు కలుగుతాయని విద్య ద్వారా ఒక్క ఉపాధి కాకుండా అన్ని రంగాలపై పట్టు సాధించవచ్చని, పుట్టిన చోట కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా బ్రతకవచ్చని, తలవంచుకొని పుస్తక పఠనం చేసినట్లయితే జీవిత కాలం నందు తల ఎత్తి బ్రతకవచ్చని ఇది ఒక్క చదువులో ఉన్నదని కాబట్టి గౌడ్ విద్యార్థినీ విద్యార్థులు జీవితంలో చదువు పట్ల 20 సంవత్సరాలు ఏకాగ్రత ప్రదర్శిస్తే జీవితకాలం అంతయు సుఖసంతోషాలతో బ్రతకవచ్చని విధ్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి మరో ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గోపా ప్రధాన కార్యదర్శి జీవీస్ శ్రీనివాస్ గౌడ్ గారు మాట్లాడుతూ గోపా రాష్ట్ర వ్యాప్తంగా ఈ ప్రతిభ పురస్కారాల కార్యక్రమం నిరంతరంగా నిర్విరామంగా జరుగుతున్నాయని, విద్యార్థిని విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ కనబరిచి ఉన్నత స్థానాలు పొందాలని తామంతా



గ్రామీణ ప్రాంతం ఉండే వచ్చామని, చదువు విషయంలో గ్రామీణ పట్టణ ప్రాంతాలనే భేదం ఉండదని, గౌడ్ విద్యార్థిని విద్యార్థులు పట్టుదలతో లక్ష్యం వైపు సాగాలని కోరారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు గౌడ్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా గోపాల ద్వారా ప్రతి సంవత్సరం గౌడ్ విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయడం జరుగుతుందని తద్వారా విద్యార్థిని విద్యార్థులు చదువులలో నైతిక మద్దతు ఇచ్చినట్లు అవుతుందని, అనే వృత్తులలో ఉన్న గౌడ సామాజిక వర్గం తమ తోటి వారికి సహాయం అందించడానికి ముందుకు రావాలని అటువంటి వారికి గోపా ఒక వేదికగా ఉంటుందని తెలియజేశారు. కోప అంటే పరస్పర పరిచయం, పరస్పరం సహకరించుకొవడం ద్వారా అభివృద్ధిని సాధించవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఖమ్మం జిల్లా గోపా ప్రధాన కార్యదర్శి బొలగాని శ్రీనివాసరావు గౌడ్ మాట్లాడుతూ ముందుగా విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలలో ప్రతిభ చాటినందుకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు అదేవిధంగా వారి తల్లిదండ్రులకు పాదాభివందనం తెలియజేశారు విద్యార్థిని విద్యార్థులు చదువుని ఇష్టంతో చదువుకోవాలని తద్వారా జ్ఞానం పొంది కార్యాచరణ కోసం పనిచేసే వివేకం వస్తుందని సమాజంలో ఎలా మెలగాలో తెలుస్తుందని తద్వారా భవిష్యత్తుకు మంచి పునాది పడుతుందని, విద్యాభ్యాసం సమయంలో ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఏర్పడినప్పటికీ వాటిని విజయాలుగా మలుచుకొని లక్ష్యం వైపు ప్రయాణం చేయాలని, ముఖ్యంగా గౌడ్ విద్యార్థినిలు చదువుకునే సమయంలో జాగ్రత్తలు తీసుకుంటూ స్నేహం విషయంలో ఎప్పుడూ కూడా అప్రమత్తంగా ఉండాలని తద్వారా లక్ష్యానికి ఎలాంటి ఆటంకాలు కలగవని, తల్లిదండ్రుల కలలు నిజం కావాలంటే కష్టపడాల్సి ఉంటుందని అది మీ



భవిష్యత్తుకే ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులు తమ తల్లిదండ్రుల యొక్క ఉపాధి పనులలో అప్పుడప్పుడు సమయం దొరికినప్పుడు సహాయకారిగా ఉంటే చదువుతోపాటు కులవృత్తుల పట్ల అవగాహన పెరుగుతుందని భవిష్యత్తులో చదువు ద్వారా కనీస ఉపాధి పొందనప్పుడు అనాదిగా వస్తున్నా వృత్తి ద్వారానైనా జీవనం గడపటానికి అవకాశం ఏర్పడుతుందని తల్లిదండ్రులకు కూడా కొంత ఉపశమనం అందించిన వారు అవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఖమ్మం జిల్లా గోపా కోశాధికారి గండు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ గౌడ్ విద్యార్థిని విద్యార్థులు అందరూ చదువులలో రాణించాలని కోరారు. ఈకార్యక్రమంలో గౌడ సంఘంనాయకులు అమరగాని వెంకన్న గౌడ్, అడ్వకేట్స్ బిచ్చాల తిరుమల్ రావు గౌడ్, నల్లమాస కృష్ణ గౌడ్, తెలంగాణ రాష్ట్ర గోపా ఉపాధ్యక్షులు గుడిద శ్రీనివాస్ గౌడ్, ఖమ్మం జిల్లా తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షుడు కత్తి నెహ్రూ గౌడ్, కట్టెకోల వెంకన్న గౌడ్, చిత్తలూరి నరసయ్య గౌడ్, బండి నాగేశ్వరరావు గౌడ్, పోలంపల్లి నాగరాజుగౌడ్, మాదా శ్రీరాములు గౌడ్, పుల్లయ్య గౌడ్, బోడపట్ల సుదర్శన్ గౌడ్, డాక్టర్ శివాజీ గౌడ్, డాక్టర్ గోపగానిశ్ సురేందర్ గౌడ్, ఖమ్మం గోపా ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ బొల్లికొండ దర్గయ్య గౌడ్, మారగాని నారాయణ గౌడ్, టేకుమట్ల హుస్సేన్ గౌడ్, తోడేటి దుర్గాప్రసాద్ గౌడ్, కొండి కుమారస్వామి గౌడ్, గొల్లపల్లి రత్నం గౌడ్, ఇంద్రసేనా గౌడ్ మరియు కొత్త వెంకటేశ్వర్లు గౌడ్, ముత్యం రామకృష్ణ గౌడ్, పామర్తి నాగేశ్వరావు గౌడ్, మంద ప్రసాద్ గౌడ్, బొమ్మకంటి రామకృష్ణ గౌడ్ తదితరులు, పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# సత్తుపల్లి ప్రెస్ క్లబ్‌లో నూతన శకం.

- అధ్యక్షుడిగా ఎస్కే ఖాదర్ బాబా..ప్రధాన కార్యదర్శిగా. బర్రె రామకృష్ణ ఏకగ్రీవ ఎన్నిక.
- జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం.. ఇళ్ల స్థలాల సాధనే ప్రధాన లక్ష్యం.

**సత్తుపల్లి అక్టోబర్ 18మీ వార్త అర్ సి:**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టి యు డబ్ల్యూ జె ఐ జె యు) అనుబంధ సత్తుపల్లి ప్రెస్ క్లబ్ 2026 నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఈ ఎన్నికల్లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎస్కే ఖాదర్ బాబా, ప్రధాన కార్యదర్శిగా బర్రె రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన నాయకత్వం ఎన్నిక కావడంతో స్థానిక పాత్రికేయుల్లో హర్షం వ్యక్తమైంది.

**జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనకు కృషి.**

ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారం, ఐక్యతకు అత్యంత ప్రాధాన్యం



ఇస్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా సత్తుపల్లి నియోజకవర్గంలోని అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కల్పించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. జర్నలిస్టుల చిరకాల ఆకాంక్ష అయిన సొంతింటి కలను సాకారం చేసేందుకు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి సహకారం కోరనున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం ద్వారా సానుకూల నిర్ణయం వచ్చేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.

**ఎమ్మెల్యే మట్టా రాగమయికి అభినందనలు..**



సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయికి నూతన అధ్యక్షుడు ఎస్కే ఖాదర్ బాబా, ప్రధాన కార్యదర్శి బర్రె రామకృష్ణ అభినందనలు తెలియజేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి కూడా ఎమ్మెల్యే అండగా నిలవాలని ఆకాంక్షించారు.

**ఐక్యతే బలం.. సంక్షేమమే లక్ష్యం.**

ప్రెస్ క్లబ్‌ను కేవలం సమావేశాల వేదికగా కాకుండా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధన కొరకు నూతనకమిటీని, పలువురు ఆకాంక్షించారు.

# చేయూత పెన్షన్లు వెంటనే విడుదల చేయాలి ఎన్నికల హామీలను అమలు జరపాలి : కొండబోయిన

**కారేపల్లి, అక్టోబర్ 18 మీ వార్త ప్రతినిధి:**

చేయూత పథకం కింద అర్హులుగా గుర్తించిన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు జరపాలని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.

ఆదివారం కారేపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక అమలు చేయలేదని విమర్శించారు. అనేక పర్యాలు దరఖాస్తులు స్వీకరించి, సర్వేలు నిర్వహించి, అర్హులను గుర్తించినప్పటికీ కొత్త పెన్షన్లు మంజూరు చేయకుండా వాయిదా వేస్తున్నారని అన్నారు. ఆగస్టు 15 నాటికి పెన్షన్లు మంజూరు చేస్తామని ప్రకటించి, అనంతరం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తికాలేదంటూ దసరా పండగ వరకు వాయిదా వేశారని పేర్కొన్నారు.



ప్రభుత్వం చెప్పినట్లుగా దసరా పండుగ సందర్భంగా కొత్త పెన్షన్లు విడుదలవుతాయని లబ్ధిదారులు ఆశగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఎన్నికల హామీ మేరకు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు నెలకు రూ.4,000, వికలాంగులకు రూ.6,000 పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. కొత్త పెన్షన్లను వెంటనే మంజూరు చేసి, లబ్ధిదారులుగా ఎంపికైన వారికి ఈ దసరా పండుగ సందర్భంగా పెన్షన్ డబ్బులు విడుదల చేసి లబ్ధిదారులకు చేయూత అందించాలని, ఎన్నికల హామీలైన ఇందిరమ్మ ఇండ్లు, కళ్యాణ్ లక్ష్మి తులం బంగారం, భూమి లేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరంకు రూ. 12,000 మహిళలకు నెలకు రూ. 2500 విడుదల చేసి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు.

## రాపర్తి నగర్ 2 లో బతుకమ్మ సంబరాలు.

**ఖమ్మం అక్టోబర్ 18 మీ వార్త ప్రతినిధి:**



సద్దుల బతుకమ్మలో మేము సైతం అంటూ వీక్షిత – రిషిక చిన్నారులు ఎంగిలి బతుకమ్మ నుండి తొమ్మిది రోజుల పాటు సాగిన వీరి ఆటలు పాటలు తీరొక్క ముచ్చటగా ఉన్నాయి. నేడు సద్దుల బతుకమ్మ సందర్భంగా వారి ఇంటి నందు పూచిన తీరొక్క పువ్వులతో బతుకమ్మని పేర్చి ఆట పాటలకు బయలుదేరిన చిన్నారులు ఘనముగా జరిగించారు.

## పంచాయతీలలో పొదుపు పాటిద్దాం.

- నీరు, విద్యుత్ వాబడకంపై చైతన్యం చేయాలి.
- సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షులు భూక్య రంజిత్ కుమార్.

**కారేపల్లి అక్టోబర్ 18 మీ వార్త ప్రతినిధి:**



ఎల్ నీ నో ప్రభావం తీవ్రతరం దృష్ట్యా అన్ని గ్రామ పంచాయతీ లలో పొదుపు చర్యలు పాటించేలా చర్యలు తీసుకోవాలని సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు భూక్య రంజిత్ కుమార్ కోరారు. తక్కువ వర్షపాతం నమోదైన పరిస్థితిలో పంచాయతీ పరిధిలోని ప్రజలకు నీటిని పొదుపుగా వాడాలని, నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకునే విధంగా ప్రజలందరినీ చైతన్యం చేయాలన్నారు. నీటి పంపులను హౌస్ లు నిండంగానే బంద్ చేసే విధంగా సిబ్బంది ని ఆదేశాలతో పాటు తగు సూచనలు చేయాలని కోరారు. వేడి వాతావరణ పరిస్థితులలో విద్యుత్ వాడకం పెరిగిందన్నారు. అవసరం లేని సమయాల్లో వీధి లైట్లు బంద్ చేసేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. రైతులను కూడా ఎల్ నీనో ప్రభావాన్ని తెలియజేసి ఆరు తడి పంటలు వేసే విధంగా చైతన్యం చేయాలని సూచించారు. ప్రభుత్వం సూచిస్తున్న పోదుపు చర్యలు గ్రామ పంచాయతీ లలో అమలుచేయాలని కోరారు.

## పేరుపల్లిలో నవరాత్రి ఉత్సవాలు ధన రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు.

**కారేపల్లి అక్టోబర్ 18 మీ వార్త ప్రతినిధి:**



సింగరేణి మండలం పేరుపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారు ధన రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. కరెన్సీ నోట్లు నాణాలతో అమ్మవారిని తరించారు. దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఆడిన ఆడపడుచులకీ చీరలు పంపిణీ



**కారేపల్లి అక్టోబర్ 18 మీ వార్త ప్రతినిధి:**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సందర్భంగా గేట్ కారేపల్లి గ్రామంలో బతుకమ్మ ఆడిన ఆడపడుచులందరికీ కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమల రావు ఆదివారం చీరలు పంపిణీ చేశారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా గ్రామంలో బతుకమ్మ ఆటాడిన మహిళలకు చీరలను తిరుమల్ రావు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్న ఆడపడుచులకు చీరలు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. బతుకమ్మ తల్లి ఆశీస్సులతో ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ గ్రామ ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కందుల సామేలు, కాంగ్రెస్ నాయకులు చెరుకూరి రామారావు, వరికొల్లు వీరభద్రం, షేక్ హాజిమియా, చెరుకూరి కృష్ణమూర్తి , నూకల మోహనరావు, కంటగాని లింగయ్య, సాయిన్నీ బసవయ్య, సపావత్ అప్పయ్య, వీరయ్య, సామినేని తిరుపతిరావు, కాకటి పృథ్వీ, కంటగాని కిషోర్, మర్రి సాయి, చందనురి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## డి ఆర్ డి ఏ, ఆధ్వర్యంలో ఖమ్మం లోని పెలివియన్ గ్రౌండ్ లో సద్దుల బతుకమ్మ సంబరాలు.



**ఖమ్మం అక్టోబర్ 18 మీ వార్త ప్రతినిధి:** డి ఆర్ డి ఏ, ఆధ్వర్యంలో ఖమ్మం లోని పెలివియన్ గ్రౌండ్ లో సద్దుల బతుకమ్మ సంబరాలకు ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీ ఏలూరి శ్రీనివాసరావు టీజీవో రాష్ట్ర అధ్యక్షులు, టీజీఈ జెఏసి సెక్రెటరీ జనరల్, డి ఆర్ డి ఏ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ శ్రీరామ్, టీజీవో ఖమ్మం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీఎన్జీవో రాష్ట్ర నాయకులు జడ్ ఎస్ జైపాల్, జిల్లా నాయకులు ఏలూరి హరికృష్ణ కోణార్ వల్లపు వెంకన్న, శ్రీనివాస రావు, పిడమర్తి వెంకటేశ్వర్లు, సంపత్, ఆంజనేయులు డిఆర్డిఏ కార్యాలయ మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

## ముంచుకొస్తున్న ప్రకృతి విపత్తులు- ఆపగలిగేవారే మన ఆప్తులు.

**కొత్తగూడెం అక్టోబరు 18 మీ వార్త ఆర్ సి:**



పచ్చనిపంటపొలాలు మారుతున్నాయి ప్లాట్లుగా
చిక్కని అడవితల్లి పలుచనైనది
గిరులు మానవుల అత్యాశకు నేలమట్టం
సిరుల మోజులో అక్రమమైనింగ్లతో
అతలాకుతం ప్రకృతి
అవనిపొరలపై అధికవత్తిడి
అదుపుతప్పిన భూప్రకంపనాలు
భూకంపాలతో అధిక ఆస్తి జననష్టం
కర్బన ఉద్గారాలతో ఓజోన్ పొర విధ్వంసం
మారుతున్నాయి కాలాలు
ముంచుకొస్తున్నాయి ఎల్నినోలు
వర్షాలు కరువై పంటపొలాలు బీడుబారి
పంటపండిన అకాలవర్షాల వల్ల తుడిచిపెట్టి
అన్నమో రామచంద్రా!అనే స్థితి
పెరిగిన ఉష్ణోగ్రతలతో కరిగెను హిమానినదాలు
అంతులేని జలవిధ్వంసం అపార జీవకోటి నష్టం
రోజుకు మొక్క నాటి ధరణిపై పచ్చని చుక్కగా పెట్టి
మన్ కీ బాత్ లో ప్రధాని మోడీ గారిచే
ప్రశంసలు అందుకున్నారు మొక్కల రాజశేఖర్
పిల్లలచే ప్రకృతి దీక్ష ఇప్పించి
ప్రతి శుభకార్యానికి మొక్కలు నాటించి
భావితరాలకు మార్గదర్శక స్ఫూర్తినింపారు
స్మశాన వాటికలలో చెట్లు పెంచి
వచ్చేవారికి అవినీడనిచ్చి
విమల సాహితీ సమితి వ్యవస్థాపకులు
డాక్టర్ జెల్ది విద్యాధర్ సార్చే ప్రశంసలు రాష్ట్రప్రభుత్వంచే కృషివలుడు అవార్డు
అందుకున్నారు మహమ్మద్ ముస్తఫా
మొక్కలు నాటడమే కాదు తీసుకున్నారు
సంరక్షణ బాధ్యతను వీరు
బాటలు వేశారు ఇటువంటి ప్రకృతి ప్రేమికులు
మార్గం చూపిన వీరు మనకు ఆప్తులు
రాగలిగే విపత్తులను ఆపాలి మనము
మొక్కలు నాటాలి
భూమి సంరక్షకులుగా నిలవాలి
రచన
సయ్యద్ అబ్దుల్ నజీర్
రామవరం చరవాణి 8897811024

## సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ వేడుకలు.

**దమ్మపేట అక్టోబర్ 18 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**



ఆడపడుచులతో కలిసి సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు పల్లెల్లో పండుగ శోభను నింపుతున్నాయి .దేవీ నవరాత్రుల సందర్భంగా అశ్వారావుపేట మండలం



కొత్తమామిళ్లవారిగూడెం పాతమామిళ్లవారిగూడెం గ్రామాల్లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆడపడుచులతో కలిసి బతుకమ్మ ఆటపాటల్లో పాల్గొని వారితో మమేకమయ్యారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు సంప్రదాయ పాటలు పాడుతూ ఆటలాడుతూ ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. ఎమ్మెల్యే వారితో కలిసి సంబరాల్లో పాల్గొనడంతో గ్రామాల్లో పండుగ వాతావరణం మరింత సందడిగా మారింది తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు ప్రకృతి ఆరాధనకు పూల పండుగ వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించే గొప్ప వేడుక అని ఈ సందర్భంగా పండుగ ప్రాధాన్యతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వగ్గెల లక్ష్మణరావు, ఉప సర్పంచ్ వీర్నాల శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్ల గ్రామం లో సిరిపురపు కుటుంబ ఆత్మీయ సమ్మేళనం.

- సంతోషంతో ఒకే చోటకు చేరిన 192 మంది రక్త బంధువులు.



**కామేపల్లి అక్టోబర్ 18 మీ వార్త ప్రతినిధి:**

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన సిరిపురపు చిన్న భద్రయ్య- లక్ష్మమ్మ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం ముచ్చర్ల గ్రామం లోని లక్ష్మీ ఫంక్షన్ హాల్లో వైభవంగా ఆదివారం నిర్వహించారు. స్వర్గస్తులైన చిన్న భద్రయ్య - లక్ష్మమ్మ చిత్రపటాలకు రక్తసంబంధికులు ఘనంగా నివాళులు అర్పించారు. చిన్న భద్రయ్య - లక్ష్మమ్మ కు ఇద్దరు కుమారులు, ఆరుగురు కుమార్తెలు ఉండగా వీరందరూ సంతానం 192 మంది ఉండడంతో రక్త సంబంధీకులు అంతా కలిసి ఆత్మీయ సమ్మేళనం చేసుకున్నారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని ఆలింగనం చేసుకున్నారు.ఒకరి కుటుంబ మంచి చెడులను మరొకరు పంచుకుంటు ఆనందం వ్యక్తం చేసుకున్నారు.దీంతో వారి కుటుంబాల్లో పండగ వాతావరణం చోటు చేసుకుంది. అనంతరం కుటుంబ సభ్యులంతా కలిసి బతుకమ్మ ఆటలు ఆడారు.పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ సమయం గడిపారు. ఈ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం చూసిన గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సిరిపురపు కిషోర్, మాధవరావు, రవికుమార్, పుల్లయ్య, శ్రీనివాసరావు, చంద్ర వెంకటేశ్వర్లు, గుండ పిన్ని పుల్లారావు, కొప్పుల అప్పారావు, శ్రీనివాసరావు, మోతుకూరి విజయలక్ష్మి, పొన్నెకంటి సత్యనారాయణ, బొల్లు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఐక్యతకు, సంక్షేమానికి నూతన కార్యవర్గం కృషి చేయాలి.

- సత్తుపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ అభినందనలు.
- పాత కార్యవర్గం సేవలను అభినందించిన దయానంద్.. నూతన కమిటీకి శుభాకాంక్షలు.

**సత్తుపల్లి అక్టోబర్ 18 మీ వార్త ఆర్ సి:**

ప్రజా సమస్యలను సమాజం ముందుకు తీసుకువస్తూ, ప్రజల గొంతుకగా నిలుస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి నూతన కార్యవర్గం ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆకాంక్షించారు. జర్నలిస్టుల ఐక్యతను కాపాడుతూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. సత్తుపల్లి ప్రెస్ క్లబ్‌కు టీయూడబ్ల్యూజే--ఐజేయూ అనుబంధంగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షుడు ఎస్‌కే ఖాదర్ బాబా, ప్రధాన కార్యదర్శి బి. రామకృష్ణతో పాటు నూతన కార్యవర్గ సభ్యులను ఆదివారం సత్తుపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతలు చేపట్టిన నాయకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, జర్నలిస్టుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని,



ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో వారు పోషిస్తున్న పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు. ఎండనక, వాననక ప్రజల మధ్యకు వెళ్లి క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి, అధికారుల దృష్టికి తీసుకెళ్లే జర్నలిస్టుల సేవలను సమాజం గుర్తించాలని అన్నారు. అలాంటి జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా పరస్పరం అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్ అనేది కేవలం పదవులకు, హోదాలకు పరిమితమైన వేదిక కాకూడదని, ప్రతి జర్నలిస్టు తన సమస్యను స్వేచ్ఛగా చెప్పుకునే కుటుంబంలా ఉండాలని దయానంద్ ఆకాంక్షించారు. జర్నలిస్టుల మధ్య ఐక్యత, పరస్పర గౌరవం, సహకారం ఉండాలని, వ్యక్తిగత అభిప్రాయాలకు అతీతంగా వృత్తి ప్రయోజనాల కోసం కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. జర్నలిస్టుల వృత్తిపరమైన ఇబ్బందులు, సంక్షేమం, భద్రత, వారి కుటుంబాల అవసరాల విషయంలో నూతన కార్యవర్గం ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు.

**పాత కార్యవర్గానికీ అభినందనలు**

ఇప్పటివరకు ప్రెస్ క్లబ్ బాధ్యతలను నిర్వహించిన పాత కార్యవర్గం బి వి రామారావు ని మట్టా దయానంద్ విజయ్ కుమార్ అభినందనలు తెలిపారు. బాధ్యతలు నిర్వహించిన వారి సేవలను గుర్తించడం, కొత్తగా బాధ్యతలు చేపట్టిన వారికి సహకరించడం ఆరోగ్యకరమైన జర్నలిజానికి నిదర్శనమని పేర్కొన్నారు. పాత కార్యవర్గం అనుభవాలను తీసుకుంటూ, నూతన కార్యవర్గం మరింత సమర్థవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. జర్నలిస్టులు ప్రజా సమస్యలపై నిర్భయంగా వార్తలు రాస్తూ, సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, అదే సమయంలో వారి సమస్యల పరిష్కారానికి ప్రెస్ క్లబ్ ఒక బలమైన వేదికగా నిలవాలని ఆయన సూచించారు. జర్నలిస్టుల గౌరవాన్ని పెంపొందిస్తూ, వారి సంక్షేమానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టినప్పుడే నూతన కార్యవర్గం ఎన్నికకు సార్థకత చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం జర్నలిస్టుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. నూతన కార్యవర్గం జర్నలిస్టుల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, ఐక్యతకు ప్రతీకగా నిలవాలని పలువురు ఆకాంక్షించారు.

# స్వర్ణోత్సవాలకు సర్వం సిద్ధం.జేవీఆర్‌లో సంబరాల సందడి.






- 50 ఏళ్ల ఘన చరిత్రకు రెండు నెలల పాటు గోల్డెన్ జూబ్లీ వేడుకలు.
- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు.మట్టా దయానంద్ అధ్యక్షతన పూర్వ విద్యార్థుల సన్నాహక సమావేశం.
- వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రత్యేక కమిటీల ఏర్పాటు.
- పూర్వ విద్యార్థులంతా ఏకతాటిపైకి రావాలని పిలుపు.

**సత్తుపల్లి అక్టోబర్ 18 మీ వార్త అర్ సి:**

సత్తుపల్లి, అక్టోబర్ 18:ఐదు దశాబ్దాల విద్యా ప్రస్థానం.. వేలాది మంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసిన జేవీఆర్ డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవ వేడుకలకు రంగం సిద్ధమవుతోంది. సత్తుపల్లి పట్టణంలోని జెవియర్ (జేవీఆర్) డిగ్రీ కళాశాల 50 సంవత్సరాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను రెండు నెలల పాటు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు పూర్వ విద్యార్థులు నడుం బిగించారు.
ఈ నేపథ్యంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అధ్యక్షతన జేవీఆర్ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక సన్నాహక సమావేశం నిర్వహించారు. స్వర్ణోత్సవాలను చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహించేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలు, ఏర్పాట్లు, కార్యాచరణపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

**స్వర్ణోత్సవాల విజయమే లక్ష్యంగా ప్రత్యేక కమిటీలు!**

ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల నుంచి పలు అభిప్రాయాలు, సూచనలు, సలహాలను సేకరించారు. వేడుకల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు ప్రణాళికతో ముందుకు సాగాలని నిర్ణయించారు. కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా చేపట్టేందుకు పలు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు. చదువుకున్న కళాశాల రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందని, నాటి విద్యార్థుల నుంచి నేటి విద్యార్థుల వరకు ప్రతి ఒక్కరూ ఈ మహోత్సవంలో భాగస్వాములు కావాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

# పార్టీ లైన్ దాటితే ఉపేక్షించేది లేదు.

- పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారికైనా వేటు తప్పదు.
- కరకగూడెం ఉపసర్పంచ్, బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బుడగం రాముని పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ పార్టీ నిర్ణయం.
- ఆదివారం నుండి బి ఆర్ ఎస్ పార్టీకి బుడగం రాముకి ఎటువంటి సంబంధం లేదు.

**కరకగూడెం అక్టోబర్ 18 మీ వార్త ప్రతినిధి:**

కరకగూడెం మండలం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటర్ల ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి గ్రామ



శాఖ అధ్యక్షులతో పాటు పార్టీ ఇన్చార్జ్ ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటర్ని సందర్శించి ఓటు నమోదు అయ్యే విధంగా కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ తరఫున కోరడమైనది.అందులో భాగంగా కరకగూడెం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ మరియు BRS పార్టీ మండల కార్యదర్శిగా చలామణి అవుతూ పార్టీక కార్యక్రమాలను దూరంగా ఉంటూ పార్టీపై వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్పడుతూ అనేక విమర్శలు చేస్తునందున పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ నిర్ణయించడం తీసుకోవడం జరిగింది.ఈరోజు పార్టీ కార్యక్రమంలో అతనికి పార్టీకి ఎటువంటి సంబంధం లేదని తెలియజేస్తూ ఇట్టి తీర్మానాన్ని జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు పినపాక మాజీ శాసనసభ్యులు శ్రీ రేగా కాంతారావు గారికి తీర్మానం చేసి పంపడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అక్కిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కొమరం రాంబాబు,రావుల కనకయ్య, సర్పంచ్ కొమరం సత్యనారాయణ, మాజీ సర్పంచ్లు పాయం నరసింహారావు, ఊకే రామనాథం, గొగ్గలి నారాయణ, గొగ్గలి నరసయ్య,కరకగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు కటకం లేనిన్, ఈసం సమ్మయ్య, సీనియర్ నాయకులు గోగ్గాలి నర్సయ్య, ఎళ్ళు రామకృష్ణారెడ్డి, వట్టం వెంకటేశ్వర్లు, గొగ్గలి నారాయణ, ఎగ్గడి శ్రీనివాస్ వైద బిక్షపతి, చిట్టీమల్ల ప్రవీణ్, సయ్యద్ పాషా, దాసరి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## బలూచిస్థాన్‌లో ఉద్రిక్తత: 20 మంది పోలీసుల కిడ్నాప్



పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో మరోసారి తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బలోచ్ వేర్పాటువాదులుగా అనుమానిస్తున్న కొందరు సాయుధులు, శిక్షణలో ఉన్న 20 మంది పోలీసు సిబ్బందిని అపహరించారు. శుక్రవారం సాయంత్రం మస్తుంగ్ జిల్లాలోని గోర్గినా ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. కలాత్ రిక్రూట్ ట్రైనింగ్ సెంటర్ నుంచి సెలవుపై తమ స్వగ్రామాలకు వెళుతున్న పోలీస్ రిక్రూట్‌లు ప్రయాణిస్తున్న వ్యాన్‌ను సాయుధులు అడ్డగించి, వారిని కిడ్నాప్ చేశారు. ఈ ఘటనతో అప్రమత్తమైన పాకిస్థాన్ భద్రతా బలగాలు, అపహరణకు గురైన పోలీసుల ఆచూకీ కోసం భారీ గాలింపు చర్యలు చేపట్టాయి. మస్తుంగ్ జిల్లా వ్యాప్తంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి భద్రతను కట్టుదిట్టం చేశాయి. ఇదే క్రమంలో, టర్బత్ సమీపంలో కొన్ని సరుకు రవాణా ట్రక్కులకు కూడా బలోచ్ వేర్పాటువాదులు నిప్పుపెట్టినట్లు సమాచారం. ఈ ఘటనలపై దర్యాప్తు కొనసాగుతోంది.

**తెరపైకి కస్టడీ మరణాల ఆరోపణలు**

ఈ దాడుల నేపథ్యంలో, బలూచిస్థాన్‌లో సుదీర్ఘ కాలంగా పాక్ భద్రతా దళాలపై వస్తున్న బలవంతపు అదృశ్యాలు, కస్టడీ మరణాల ఆరోపణలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. ఇటీవలే, పర్వేజ్ అనే పాఠశాల ఉపాధ్యాయుడి మృతదేహం పాస్నిలో లభ్యమైంది. అంతకు ఒకరోజు ముందు, కుటుంబ సభ్యుల సమక్షంలోనే పాక్ భద్రతా దళాలు అతన్ని అదుపులోకి తీసుకున్నాయని 'ది బలూచిస్థాన్ పోస్ట్' కథనం ప్రచురించింది. పర్వేజ్ అరెస్టు, మరణంపై పాక్ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఈ ఏడాది ఇలాంటి ఘటనలు పెరిగాయని మానవ హక్కుల సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఆగస్టులో, పంజ్‌గూర్‌కు చెందిన హాతిమ్ బలోచ్ అనే మరో ఉపాధ్యాయుడిని గుర్తుతెలియని వ్యక్తులు అపహరించగా, కొన్ని వారాల తర్వాత ఆయన మృతదేహం లభ్యమైంది. అదేవిధంగా, గత ఏడాది అక్టోబర్‌లో పాక్ బలగాలు అదుపులోకి తీసుకున్న అయాజ్ బలోచ్ అనే ఉపాధ్యాయుడి మృతదేహం ఈ ఏడాది జనవరిలో లభించింది.

# మన ఊరు మన గుడి, పురాతన దేవాలయాల పూర్వ వైభవానికి కృషి చేస్తా

## – దేవాలయాల ఉనికిని కాపాడుతున్న భక్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు: ఎమ్మెల్యే జారె.

**దమ్మపేట అక్టోబర్ 18 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**

అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం గుర్వాయిగూడెం పెద్దగొల్లగూడెం చిన్నగొల్లగూడెం గ్రామాల సమీపంలో దుర్గంగట్టు మీద కాకతీయుల కాలం నాటి పురాతన దేవాలయాల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలిపారు. రెండవ ప్రతాపరుద్రుడి కాలంలో కాకతీయ సామ్రాజ్యంతో అనుబంధం కలిగిన చారిత్రక నేపథ్యం ఉన్న శంకరగిరి దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయం వనదేవత కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయాలు ఎంతో ప్రాచీనమైనవని పేర్కొన్నారు. కాలక్రమేణా ఆదరణ తగ్గినప్పటికీ పరిసర గ్రామాల ప్రజలు భక్తిశ్రద్ధలతో ఈ దేవాలయాల ఉనికిని కాపాడుతూ వస్తుండటం అభినందనీయమన్నారు.

పురాతన దేవాలయాలు మన చరిత్రకు సంస్కృతికి ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రతీకలని వాటిని కాపాడుకోవడం మనందరి బాధ్యతని పేర్కొన్నారు. ఇన్నేళ్లుగా దేవాలయాలను పరిరక్షిస్తున్న భక్తులకు స్థానిక



గ్రామాల ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆకాంక్ష మేరకు ఎమ్మెల్యేగా తన బాధ్యతను నిర్వర్తిస్తూ ఈ పురాతన దేవాలయాలకు పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సహకారంతో దేవాలయాల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా కృషి చేసి ఈ చారిత్రక ఆలయాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, పెద్దలు భక్తులతో కలసి ఈ దేవాలయాలను సందర్శించారు. పూజ కార్యక్రమాలు చేపట్టి దేవాలయాల అభివృద్ధి కోసం దైవ సంకల్పం అందించాలని ప్రార్థించారు. అనంతరం



దేవాలయాల పరిసరాలను శుభ్రంచేశారు. ఈ కార్యక్రమంలో గుర్వాయిగూడెం సర్పంచ్ ఈశ్వరప్రగడ నాగభూషణం, పెద్దగొల్లగూడెం సర్పంచ్ యాట్ల రాందాసు, రావుల సహదేవుడు, గుర్రం మల్లయ్య, రావుల అప్పారావు, యాట్ల మంగరావు, పాశం ప్రసాద్, మచ్చల వెంకటేష్, నారం మురళీ, యాట్ల శివ, కౌలూరి రాము, పూచి గోపి, ముత్తిన రామకృష్ణ, జక్కా వెంకటేష్, మచ్చల నాగరాజు, ఉయ్యాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాల్లో స్థానిక కళాకారులకు మొండిచేయి.

– ఏళ్లుగా వస్తున్న సంప్రదాయానికి విరామమెందుకు?

– స్థానిక ప్రతిభను విస్మరించడం సరికాదు.. నృత్య కళాకారుల తరపున దండు సారయ్య ఆవేదన.

**ఇల్లెందు అక్టోబర్ 18 మీ వార్త ప్రతినిధి:**

ఇల్లందు పట్టణంలో ఏళ్లుగా దసరా ఉత్సవాల్లో భాగంగా స్థానిక నృత్య కళాకారులు ప్రదర్శనలు ఇవ్వడం సంప్రదాయంగా వస్తున్నప్పటికీ, ఈసారి వారికి అవకాశం కల్పించక పోవడంపై 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా నృత్య కళను నమ్ముకొని సాధన చేస్తూ, తమ ప్రతిభతో ప్రజలను అలరిస్తున్న స్థానిక కళాకారులకు దసరా ఉత్సవాల్లో అవకాశం కల్పించకపోవడం విచారకరమన్నారు. ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయాన్ని ఈసారి ఎందుకు పక్కనపెట్టారో సంబంధిత అధికారులు, ఉత్సవ నిర్వాహకులు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.

**స్థానిక కళాకారులంటే ఎందుకింత నిర్లక్ష్యం?**

దసరా వంటి ప్రధాన పండుగల్లో స్థానిక కళాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉందని దండు సారయ్య పేర్కొన్నారు. కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు అవకాశం కోరుతున్నారని, వారికి వేదిక కల్పించడం ఎవరో చేసే ఉపకారం కాదని స్పష్టం చేశారు. స్థానికంగా ప్రతిభావంతులైన కళాకారులు ఉన్నప్పటికీ వారికి అవకాశం కల్పించకపోవడం వారి కళా నైపుణ్యాన్ని గుర్తించనట్లేనని అన్నారు. పండుగ వేడుకల్లో స్థానిక కళాకారులకు ప్రాధాన్యత ఇవ్వకపోతే వారిని



ప్రోత్సహించేదెవరు? వారి ప్రతిభకు గుర్తింపు లభించేదెలా? అని ప్రశ్నించారు.

**అధికారులు స్పందించి న్యాయం చేయాలి.**

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర, మున్సిపల్ కమిషనర్ సందీప్ ఈ విషయంపై తక్షణమే స్పందించాలని దండు సారయ్య కోరారు. దసరా ఉత్సవాల్లో స్థానిక నృత్య కళాకారులకు ప్రదర్శనలు ఇచ్చే అవకాశం కల్పించేలా సంబంధిత అధికారులు, నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయాన్ని యథావిధిగా కొనసాగిస్తూ స్థానిక కళాకారుల ప్రతిభకు తగిన గుర్తింపు ఇవ్వాలని కోరారు. స్థానిక కళాకారులను విస్మరించి ఉత్సవాలు నిర్వహించడం సరికాదని, వారి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ దసరా వేడుకల్లో భాగస్వాములను చేయాలని దండు సారయ్య స్పష్టం చేశారు. ఇప్పటికైనా అధికారులు సానుకూలంగా స్పందించి స్థానిక నృత్య కళాకారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# నేలకొండపల్లి దసరా ఉత్సవాలకు మంత్రి పొంగులేటికి ఆహ్వానం.

– మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆహ్వాన పత్రిక అందజేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు.

**నేలకొండపల్లి అక్టోబర్ 18 మీ వార్త ఆర్ సి:**

నేలకొండపల్లిలో ఘనంగా నిర్వహించనున్న దసరా ఉత్సవాలకు హాజరుకావాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ మేరకు ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డికి దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం మంత్రి శ్రీనివాసరెడ్డి చిత్రంతో ముద్రించిన టీషర్టులను



తుంబూరు దయాకర్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కొడాలి గోవిందరావు మాట్లాడుతూ.. నేలకొండపల్లిలో ప్రతి ఏటా దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఏడాది కూడా ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. దసరా సందర్భంగా నేలకొండపల్లిలోని వివిధ దేవాలయాల ఉత్సవమూర్తులు జమ్మి చెట్టు వద్దకు చేరుకుంటారని, మండలంలోని నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వేడుకల్లో పాల్గొంటారని వివరించారు.

ఈ ఉత్సవాలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, యడవల్లి సైదులు, మైసా శంకర్, గుడిబోయిన వెంకటేశ్వర్లు, రాయపూడి నవీన్, చిన్నంశెట్టి రాంబాబు, మారగాని అంజయ్య, కూరాకుల నాగేశ్వరరావు, తోట వాసు, కోడిరెక్క వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# చర్ల మండలంలో వైభవంగా మూడు రోజుల వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం.

– క్రీడలతో యువతలో క్రమశిక్షణ, ఐక్యత పెంపొందుతాయి.

– ఐదు పంచాయతీల నుంచి 15 జట్లు.. వాలీబాల్ పోటీల్లో హోరాహోరీ.

– వాలీబాల్ విజేతలకు రూ.10,116 ప్రథమ బహుమతి.

– ఐదు పంచాయతీల నుంచి 15 జట్లు.. క్రీడాకారుల్లో ఉత్సాహం.

**చర్ల, అక్టోబర్ 18 మీ వార్త ప్రతినిధి:**

చర్ల మండలంలోని కుర్నపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడు రోజుల మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. అక్టోబర్ 18, 19, 20 తేదీల్లో జరిగే ఈ పోటీలను కుర్నపల్లి సర్పంచ్ శ్యామల తిరుపతిరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అటవీ ప్రాంత పరిధిలోని పూసుగుప్ప, తిప్పాపురం, కుర్నపల్లి, బోదనెల్లి, పులిగుండాల పంచాయతీలకు చెందిన మొత్తం 15 జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటున్నాయి. క్రీడాకారులు ఉత్సాహంగా పోటీపడుతూ తమ ప్రతిభను చాటుకుంటున్నారు. గ్రామీణ ప్రాంత యువతలో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, ఐక్యతను పెంపొందించేందుకు క్రీడా పోటీలు దోహదపడతాయని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన జట్లకు అక్టోబర్ 20న ముగింపు వేడుకల్లో బహుమతులు అందజేయనున్నారు. ప్రథమ బహుమతిగా రూ.10,116తో పాటు షీల్డ్, ద్వితీయ బహుమతిగా రూ.5,116తో పాటు షీల్డ్, తృతీయ బహుమతిగా రూ.3,016తో పాటు షీల్డ్ అందజేయనున్నారు. ముగింపు వేడుకలకు చర్ల మండల ఎస్‌హెచ్‌ఓ, సీఐ రాజు వర్మ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ పెద్ద సోడి జోగయ్య, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కల్లూరి వెంకటేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అడ్డగర్ల



తాతాజీ, సీపీఐ చర్ల మండల సహాయ కార్యదర్శులు కోటి ముత్యాలరావు, చల్లా లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ మడివి శ్రీను, వివిధ వార్డుల సభ్యులు, ఐదు పంచాయతీలకు చెందిన క్రీడాకారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ తీగలు తెగిపడి వ్యక్తి మృతి.

– చర్ల మండలంలో విషాదకర ఘటన.

**చర్ల అక్టోబర్ 18 మీ వార్త ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: చర్ల మండలంలోని జి.పి. పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని స్మశాన వాటిక సమీపంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. విద్యుత్ తీగలు తెగి పడటంతో ఈరోజు ఉదయం పుచ్చ రవనయ్య అనే వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. విద్యుత్ తీగలు తెగిపడి ప్రమాదం జరగడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి, ప్రమాదానికి గల కారణాలను పరిశీలించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



# శరన్నవరాత్రి ఉత్సవాల్లో దుర్గాదేవి రూపంలో దర్శనం.

– కామేపల్లి లో మహా అన్నదానం.



**కామేపల్లి అక్టోబర్ 18 మీ వార్త ప్రతినిధి:**



కామేపల్లి ఎంపీ సెంటర్ లో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మహా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా జరిగింది. సుమారు వెయ్యి మందికి పైగా భక్తులు మహా అన్నప్ర సాదాన్ని స్వీకరించారు. మహా అన్నదాన కార్యక్రమా న్ని అవధూతేంద్ర భక్తమండ లి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ,మహంకాళి రామ నర్సయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాగు బండి హనుమంతరావు, కేశగాని నాగయ్య,కోటగిరి రాము, తోట రాము, గాదె సత్యనారాయణ, మోసం యుగంధర్,డాక్టర్ పూజల శివకృష్ణ, సతీష్, స్వర్ణ కుమార్, సాయి కుమార్, సందీప్ కుమార్, గోవర్ధన్, అజ్మీర రమేష్, భక్తులు, గ్రామస్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ, దసరా పండుగ ల సందర్భంగా భద్రాచలం పట్టణంలో ఉన్న రౌడీషీటర్లకు పోలీసుల కౌన్సిలింగ్:




**భద్రాచలం అక్టోబర్ 18 మన మీ వార్త:**

భద్రాచలం పట్టణంలో బతుకమ్మ, దసరా పండుగ లను ప్రశాంతమైన వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించేందుకు పోలీసు శాఖ ముందస్తు చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా భద్రాచలం పట్టణ పరిధిలో ఉన్న రౌడీషీటర్లను ఈ రోజు భద్రాచలం పోలీస్ స్టేషన్‌కు పిలిపించి బతుకమ్మ, దసరా పండుగ ల సమయంలో ఎలాంటి గొడవలు, ఘర్షణలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని, ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించినా, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినా, నిబంధనలు ఉల్లంఘించినా వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే బతుకమ్మ ను, దసరా పండుగ వేడుకలను ప్రజలు శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని, ప్రజలు అందరు కూడా పోలీస్ వారికీ సహకరించాలని ఈ సందర్భంగా భద్రాచలం ఇన్స్పెక్టర్ ఏస్. రాజు తెలిపినారు.

# యూపీ, ఉత్తరాఖండ్‌లో బీజేపీ వ్యూహం..



రానున్న ఉత్తరప్రదేశ్, ఉత్తరా ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బీజేపీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచా రం. ఈ రెండు రాష్ట్రాల్లోనూ ప్రస్తుత ముఖ్యమంత్రులు యోగి ఆదిత్యనాథ్, పుష్కర్ సింగ్ ధామి నేతృత్వంలోనే పార్టీ ఎన్నికల బరిలోకి దిగాలని నిశ్చయించినట్లు తెలుస్తోంది. దీనిపై త్వరలోనే బీజేపీ కేంద్ర నాయకత్వం నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఈ నిర్ణయం రాజకీయంగా అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్‌లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నేతృత్వానికి, ఢిల్లీలోని కేంద్ర నాయకత్వానికి మధ్య సమన్వయ లోపం, విభేదాలు ఉన్నాయని ప్రధాన ప్రతిపక్షమైన సమాజ్‌వాదీ పార్టీ గత కొంతకాలంగా విమర్శలు చేస్తోంది. ఈ నేపథ్యంలో, యోగి నాయకత్వంలోనే ఎన్నికలకు వెళ్లాలని బీజేపీ అధిష్ఠానం నిర్ణయించడం ద్వారా, పార్టీలో ఎలాంటి విభేదాలు లేవని, ప్రస్తుత నాయకత్వంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని బలమైన సంకేతాలను పంపినట్లయింది. 2017 ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 403 స్థానాలకు గాను 300కు పైగా సీట్లు సాధించి బీజేపీ ప్రభంజనం సృష్టించగా, యోగి ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారు. ఆ తర్వాత 2022 ఎన్నికల్లోనూ 255 స్థానాలతో బీజేపీ తన అధికారాన్ని నిలబెట్టుకుంది. అయితే, ఇటీవలి 2024 లోక్‌సభ ఎన్నికల్లో యూపీలో బీజేపీ ప్రదర్శన కొంత నిరాశపరిచింది. 2019లో 62 ఎంపీ స్థానాలను కైవసం చేసుకున్న పార్టీ, ఈసారి కేవలం 33 స్థానాలకే పరిమితమైంది. ఈ ఫలితాల అనంతరం రాష్ట్ర నాయకత్వం మార్పుపై చర్చలు జరిగినప్పటికీ, అధిష్ఠానం మాత్రం యోగి వైపే మొగ్గు చూపడం గమనార్హం. మరోవైపు, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామికి పార్టీ అధిష్ఠానం నుంచి పూర్తిస్థాయి మద్దతు లభించింది. 2021 నుంచి ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న ఆయన, 2022 అసెంబ్లీ ఎన్నికల్లో 47 స్థానాలతో పార్టీని విజయతీరాలకు చేర్చారు. వీటికి తోడు, 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ రాష్ట్రంలోని మొత్తం ఐదు స్థానాలను బీజేపీ వరుసగా మూడోసారి క్లీన్‌స్వీప్ చేసింది. ఈ వరుస విజయాలు ధామి నాయకత్వాన్ని పార్టీలో మరింత సుస్థిరం చేశాయి. తాజా నిర్ణయాలతో రెండు కీలక రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల నాటికి నాయకత్వంపై నెలకొన్న సందిగ్ధతకు బీజేపీ అధిష్ఠానం తెరదించింది. ముందుగానే నాయకత్వ ముఖచిత్రాలను ప్రకటించడం ద్వారా పార్టీ శ్రేణుల్లో స్పష్టతనిస్తూ, ఎన్నికల ప్రచారంలోకి దూసుకెళ్లేందుకు బీజేపీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.

## కుమరం భీమ్ వర్ధంతి ఏర్పాట్లను పర్యవేక్షించిన డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ

**జోడేఘాట్‌లో ఏర్పాట్ల పరిశీలన..**

ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు

**కెరమెరి :** కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని చారిత్రక జోడేఘాట్‌లో శనివారం నిర్వహించనున్న ఆదివాసీ వీరుడు కుమరం భీమ్ వర్ధంతి కార్యక్రమానికి సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వర్ధంతి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ఆదివాసీలు, ప్రజలు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలిస్తూ, తాగునీరు, పారిశుద్ధ్యం, ప్రజల రాకపోకలు, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అదేవిధంగా, కార్యక్రమానికి హాజరయ్యే సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ అధికారులతో కలిసి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. జనసందోహాన్ని నియంత్రించడం, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడం, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన కొమరం భీమ్ వర్ధంతి కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ పేర్కొన్నారు. కార్యక్రమానికి వచ్చే ప్రతి ఒక్కరికీ అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమం లో ఐటీడీఏ ఏ పి ఓ ఆత్రం భాస్కర్, సి ఐ వేణుగోపాల్, ఎస్ ఐ రాజు ఏ టీ డి ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు గిరిజన సంక్షేమ శాఖతో పాటు పోలీస్ శాఖ, ఇతర సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్

**మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి**

**హుజురాబాద్ :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకల నిర్వహణ కోసం హుజురాబాద్ పట్టణంలోని బతుకమ్మ స్థలాల్లో చేపడుతున్న ఏర్పాట్లను మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బతుకమ్మ ఆడే ప్రదేశాన్ని పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బతుకమ్మ ఆటలు ముగిసిన అనంతరం పూల బతుకమ్మలను నిమజ్జనం చేసే నీటి ప్రదేశాన్ని కూడా శుభ్రపరచాలని సూచించారు. బతుకమ్మ ఆడేందుకు వచ్చే మహిళలకు సౌకర్యంగా ఉండేలా అవసరమైన చోట్ల వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు. పండుగకు వచ్చే మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. సుహాసిని వెంట పట్టణ సీఐ కరుణాకర్, టౌన్ ప్రెసిడెంట్ తిరుపతి, కౌన్సిలర్లు సునీత బాబు, గోస్కుల రాజ్ కుమార్, ఖలీల్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్,పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బస్టాండ్‌లో ‘బేటీ బచావో బేటీ పడావో’ కార్యక్రమం

**నిజామాబాద్ :** మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల మరియు ట్రాన్స్‌జెండర్ సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం (ఆఊఇచి) ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ బస్టాండులో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా బేటీ బచావో బేటీ పడావో లోగోతో పాటు అత్యవసర సహాయ హెల్ప్‌లైన్ నంబర్లతో కూడిన హ్యాండిల్స్‌ను బస్సుల్లో ఫిట్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీ వెంకటరమణ గారు , జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి సౌందర్య గారు , అర్బన్ సీడీపీఓ శ్రీమతి విజయలక్ష్మి గారు , డిపో ఒఇ శ్రీమతి వసుంధర గారు , జిల్లా మిషన్ కోఆర్డినేటర్ శ్రీమతి స్వప్న గార్ల చేతుల మీదుగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో భాగంగా జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి సౌందర్య గారు మాట్లాడుతూ బాలికల రక్షణ, విద్య, మహిళల భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడం, అత్యవసర పరిస్థితుల్లో హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకునేలా ప్రజలను చైతన్యపరచడం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఆశీస్సులతో నూతన ఓపెన్‌కాస్ట్ గనులు త్వరగా ప్రారంభం కావాలి

బెల్లంపల్లి ఏరియా అభివృద్ధి చెందాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు

ఏరియా పనులశాలలో అన్నదాన కార్యక్రమం..

ముఖ్య అతిథిగా జనరల్ మేనేజర్ రమేష్

**తాండూర్;** దుర్గా నవరాత్రుల సందర్భంగా బెల్లంపల్లి ఏరియా పనులశాలలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ రమేష్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బెల్లంపల్లి ఏరియాలో నూతనంగా ఏర్పాటు కానున్న ఓపెన్‌కాస్ట్ గనులు త్వరగా ప్రారంభమై, ఏరియా మరింత అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షులు పేరం శ్రీనివాస్, ఏఐటీయూసీ శాఖ కార్యదర్శి ఎస్. తిరుపతి, ఐఎన్‌టీయూసీ ఏరియా కార్యదర్శి బూర శ్రీనివాస్, పనులశాల కార్యదర్శి కందుల తిరుపతి, జనరల్ మేనేజర్ కార్యాలయ పిట్ కార్యదర్శి కే. భీమేష్, నాయకులు సత్యనారాయణ, పోశం, రాజేష్, ఏఐటీయూసీ నాయకులు కోడెం అశోక్, ఏఐటీయూసీ శాఖ ఉపాధ్యక్షులు బయ్య మొగిలి పాల్గొన్నారు.అలాగే పనులశాల అధికారి జ్ఞానేశ్వర్, నరేష్, ఏరియా ఇంజనీర్ వీరన్న, కైరిగూడ ప్రాజెక్టు అధికారి ఎం. నరేందర్, నిర్వాహకులు శంకర్, ఏరియా సర్వే అధికారి వినోద్ కుమార్‌తో పాటు జనరల్ మేనేజర్ కార్యాలయంలోని వివిధ విభాగాల అధికారులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏరియా నాయకులు, అధికారులను మర్యాదపూర్వకంగా సన్మానించారు. దుర్గా నవరాత్రుల వేడుకల్లో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో అధికారులు, కార్మికులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భూ వివాదంతో రైతు ఆత్మహత్యాయత్నం

**– రెండున్నర గుంటల భూమి విషయంలో వేధింపులంటూ బాధితుడి భార్య ఆరోపణ**

**హుజురాబాద్** భూ వివాదం కారణంగా తీవ్ర మనస్తాపానికి గురైన ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన హుజురాబాద్ మండలం శాలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. శాలపల్లి గ్రామానికి చెందిన శనవేని పోషయ్యకు అదే గ్రామానికి చెందిన గద్దల నాగరాజుతో రెండున్నర గుంటల భూమి విషయంలో వివాదం ఉన్నట్లు తెలుస్తోంది.తమకు చెందిన భూమిని అప్పగించాలని పలుమార్లు కోరినప్పటికీ, తన వద్ద అన్ని భూ పత్రాలు ఉన్నాయని చెబుతూ నాగరాజు బెదిరింపులకు పాల్పడుతున్నాడని పోషయ్య భార్య రాజమ్మ ఆరోపించారు. భూమి విషయమై ప్రశ్నించిన ప్రతిసారీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతానంటూ వేధించాడని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిణామాలతో తీవ్ర మనోవేదనకు గురైన పోషయ్య ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు ఆయనను చికిత్స నిమిత్తం హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.తమకు న్యాయంగా దక్కాల్సిన భూమిని తిరిగి ఇప్పించాలని, తన భర్తను వేధించిన వారిపై విచారణ జరిపి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని బాధితుడి భార్య రాజమ్మ పోలీసులను, సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు. భూ వివాదంపై అధికారులు సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# పి ఆర్ టి యు రాష్ట్ర కార్యవర్గంలో కామేపల్లి మండల ఉపాధ్యాయులకు ప్రముఖ స్థానం.

- రాష్ట్ర ఉపాధ్యక్షులుగా లకావత్ బాలాజీ.
- జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుగా డి.మాలిక.
- హర్షం వ్యక్తం చేసిన మండల అధ్యక్షులు పి. రాములు, ప్రధాన కార్యదర్శి టి.వెంకన్న.

**కామేపల్లి, అక్టోబర్ 18 మీ వార్త ప్రతినిధి:** పి ఆర్ టి యు రాష్ట్ర కార్యవర్గంలో కామేపల్లి మండల ఉపాధ్యాయులకు ప్రముఖ స్థానం దక్కింది. కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచే స్తున్న లకావత్ బాలాజీ (ఫిజికల్ సైన్స్ ) రాష్ట్ర ఉ పాధ్యక్షులుగా రెండవసారి ఎన్నికయ్యారు. నిరంతరం సంఘ అభివృద్ధికి కృషి చేయడం,మండల,జిల్లా, రాష్ట్ర నాయకత్వానికి అన్ని వేళలా అందుబాటులో ఉండే బాలాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నిక కావడం జరిగింది.అదే విధంగా జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుగా కొత్త లింగాల ప్రభుత్వ ప్రాథమికో న్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న డి.మాలిక ఎన్నికయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాలాజీ, జిల్లా మహిళా ఉపాధ్యక్షులుగా మాలిక ఎన్నికై ప్రమాణస్వీకారం చేసిన శు భ సందర్భంగా వారికి కామేపల్లి మండల శాఖ తరపున మండల అధ్యక్షులు పి.రాములు, మండల ప్రధాన కార్యదర్శి టీ.వెంకన్న హర్షం వ్యక్తం చేశారు.అభినందించి శు భాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతలో విజయ వంతంగా సాగుతూ ఉపా ధ్యాయుల సమస్యల పరిష్కారానికి, మహిళా ఉపాధ్యాయుల హక్కుల సాధనకు కృషి చేయాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పి.రాములు, ప్రధాన కార్యదర్శి టి.వెంకన్న, మండల అసోసియేట్ అధ్యక్షులు





ఎం.మురళీధర్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు జైబా,మండల ఉపాధ్యక్షు లు సత్యనారాయణ, కార్యదర్శులు పవన్, మున్నా, మాధవి,గంగ, ఇందిరా తదితరులు పాల్గొని వారిని అభినందిం చి శుభాకాంక్షలు తెలిపారు.

# దమ్మపేటలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాల ఉత్సాహం.





- రాజమండ్రి, తాడేపల్లిగూడెంతో పాటు మణిపూర్ రాష్ట్రం నుంచి వచ్చిన బంధువులతో పండుగకు మరింత శోభ!

**దమ్మపేట అక్టోబర్ 18 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** దమ్మపేటలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా రాజమండ్రి, తాడేపల్లిగూడెం ప్రాంతాలతో పాటు సుదూర మణిపూర్ రాష్ట్రం నుంచి కూడా బంధువులు దమ్మపేటకు విచ్చేసి బతుకమ్మ సంబరాలను సందర్శించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలంగాణ ఆడపడుచులు సంప్రదాయబద్ధంగా రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో సంబరాలు చేసుకుంటుండగా, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బంధువులు ఈ వేడుకల్లో భాగస్వాములై పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచారు. ప్రత్యేకించి మణిపూర్ రాష్ట్రం నుంచి వచ్చిన శారుంబం పింకీ, రాజమండ్రి నుంచి చందోలు శ్రీలక్ష్మి, అడప వాసవి రాణి, దేదీప్య, కళ్యాణి, మిన్ను బంధువులు తెలంగాణ సంప్రదాయ పండుగైన బతుకమ్మ వేడుకలను సందర్శించడం ప్రాంతాలకు అతీతంగా మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రజలను ఏకం చేస్తున్నాయనడానికి నిదర్శనంగా నిలిచింది. ఈ బతుకమ్మ సంబరాల్లో దమ్మపేట నుండి సర్పంచ్ పగడాల రమాదేవి మరియు టీం సభ్యులు గుత్తి ఉష, వనమాల వసంతమాల, వనమాల యువతేశ్వరి, వినుకొండ పోలమ్మ, చక్రపు కనకదుర్గ ,కుప్పాల లక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

బతుకమ్మ పండుగ కేవలం పూల పండుగ మాత్రమే కాకుండా మహిళల ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు, కుటుంబ బంధాలకు, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తోంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బంధువుల రాకతో దమ్మపేటలో బతుకమ్మ సంబరాలు మరింత కళకళలాడుతూ పండుగ వాతావరణాన్ని నింపాయి. భిన్న ప్రాంతాలు.. విభిన్న సంస్కృతులు.. ఒక్కటైన ఆత్మీయత! దమ్మపేట బతుకమ్మ సంబరాలు భారతీయ సంస్కృతిలోని భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తున్నాయి.

# కామేపల్లి మండల వ్యాప్తంగా ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు.

- మద్దులపల్లి లో ఆడబిడ్డలంతా ఆనందోత్సాహాలతో బతుకమ్మ ఆటపాటలతో సందడి.
- పింజరమడుగు లో తీరొక్క పూలతో గౌరమ్మను పూజించిన మహిళలు.
- మళ్లీ రావమ్మ బతకమం టూ నిమజ్జనం.





**కామేపల్లి అక్టోబర్ 18 మీ వార్త ప్రతినిధి:**

కామేపల్లి మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఆడబిడ్డలంతా ఆనందోత్సాహాలతో జరుపుకున్న బతుకమ్మ వేడుకల్లో చివరి రోజు సద్దుల బతుకమ్మ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో మహిళలు, భక్తులు, గ్రామస్తులు, యువజనులు, ప్రజా ప్రతినిధులు వేడుకలను జరుపుకోవడం జరిగింది. తొమ్మిది రోజులు పాటు మద్దులపల్లి లో సర్పంచ్ పడిగ నాగమణి, ఉప సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి కె. విక్రమ్ ఆధ్వర్యంలో మహిళలు తీరొక్క పూలతో గౌరమ్మను పూజించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను వేడుకల ద్వారా చాటి చెప్పి సబండ వర్గాల వారిలో సమైక్య స్ఫూర్తిని చాటిచెప్పారు. బతుకమ్మ ఆటపాటలతో మహిళలు సందడి చేసి ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించా రు.మళ్లీ రావమ్మా బతుకమ్మ అంటూ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సామ మోహన్ రెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, వార్డు సభ్యులు జానపాటి వీరన్న, కొండ మహేష్, సంతోష్, కొట్టేరు శ్రీకాంత్, సామా రామ్ రెడ్డి, రెడబోతు గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా పింజరమడుగు గ్రామంలోని పాండవుల గుడి సెంటర్లో సద్దుల బతుకమ్మ వేడుకలను దేగల రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని చివరి రోజు బతుకమ్మ ఆడి సాంప్రదాయ బద్దంగా వీడ్కోలు పలికారు. అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు, గ్రామ పెద్దలు వింజం నాగభూషణం, గుజ్జర్లపూడి రాంబాబు, కిన్నెర రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.